

RNI NO.TELTEL/2010/33275

# ప్రజా కలం

తెలుగు దినపత్రిక

Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com, www.magzter.com

ప్రజాకలం పాఠకులకు,
ప్రకటనదారులకు, అధికారులకు
రాజకీయనాయకులకు, కార్యకర్తలకు
సిబ్బందికి, మిత్రులకు, మా శ్రేయోభిలాషులకు
డా॥ బి.ఆర్.అంబేద్కర్
134వ జయంతి
శుభాకాంక్షలు
- ప్రజాకలం టీం

సోమవారం | 14-04- 2025 | సంపుటి: 16 , సంచిక: 14, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

బోధించు సమీకరించు పోరాడు

## కులం పునాదుల మీద దేనినీ సాధించలేం



దళిత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహానేత
సమసమాజ స్థాపకుడు, భారత రాజ్యాంగ నిర్మాత,
న్యాయ కోవిదుడు , ఆర్థికవేత్త, భారతరత్న
ప్రజాకలం పాఠకులకు,
ప్రకటనదారులకు, అధికారులకు
రాజకీయనాయకులకు, కార్యకర్తలకు
సిబ్బందికి, మిత్రులకు, మా శ్రేయోభిలాషులకు




డా॥ బి.ఆర్.అంబేద్కర్
134వ జయంతి
శుభాకాంక్షలు









కలకొండ రామకృష్ణ
ప్రజా కలం
ఎడిటర్ & పబ్లిషర్

## ప్రజాకలం యాజమాన్యం & సిబ్బంది

## ఏ దేశంలో లేని కుల వ్యవస్థ
# మన దేశంలోనే ఉన్నది

మొదటి పేజీ తరువాయి...

ఈ కుల వ్యవస్థలో దళిత కుటుంబాలలో పుట్టిన బలహీన వర్గాలలో పుట్టిన ఎందరో మహానుభావులు ఈ దేశంలో కుల వివక్షనకు గురవుతూనే ఉన్నారన్నారు. 30 సంవత్సరాలుగా వర్గీకరణ కోసం పోరాటం చేస్తూనే ఉన్నామని కానీ నేడు రాజ్యాంగం వల్ల సుప్రీంకోర్టు తీర్పు వల్ల వర్గీకరణ సాధించుకున్నామన్నారు. నేడు వర్గీకరణ న్యాయమైందని యావత్ సమాజమే తోడుగా నిలిచిందని వారందరికీ ఎప్పుడు కృతజ్ఞతలు తెలుపుతూ ఉంటామని తెలిపారు. వర్గీకరణ ఈ రెండు మూడు రోజుల్లోనే తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చట్టపరంగా అమలవుతుందని రానున్న రోజుల్లో తల్లిదండ్రులు పిల్లల చదువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించాలని ఆ బాధ్యత సీరియస్ గా తీసుకోవాలన్నారు. ఎంత కష్టం వచ్చినా చదివే విషయంలో ఏమాత్రం తగ్గొద్దని రేపటి పిల్లల భవిష్యత్తుకు పునాది వెయ్యాలని అన్నారు. రానున్న రోజుల్లో మన పిల్లలకి మంచి భవిష్యత్తు ఇవ్వాలని కోరారు. ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ సీనియర్ నాయకులు గుండెపాక నరసయ్య మాదిగ, మంద దేవేంద్ర ప్రసాద్ మాదిగ, ఏపూరి వెంకటేశ్వర్లు మాదిగ, వినసపల్లి అశోక్ మాదిగ, కూరపాటి సునీల్ మాదిగ, తూరుగంటి అంజయ్య మాదిగ, వంగూరి ఆనందరావు మాదిగ, బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ, నూకల నాగేశ్వరరావు మాదిగ, బొడ్డు అనిల్, పగిడి కత్తుల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## భూభారతి చట్టం
# జాతికి అంకితం

మొదటి పేజీ తరువాయి...

భూములపై రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా రైతాంగానికి ఒక భరోసా , భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ చట్టం రూపొందించాం. గతంలో మాదిరిగా రాత్రికి రాత్రే ఇద్దరు వ్యక్తులు కలిసి చట్టాన్ని రూపొందిస్తే మా ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా రైతులు మేధావులు నిపుణులతో చర్చించి చట్టాన్ని రూపొందించాం.గతంలో చెప్పినట్లుగానే భూ భారతి అమలులోకి వచ్చిన తర్వాత ధరణి ముసుగులో జరిగిన భూ అక్రమాలపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయిస్తామని తెలిపారు

ఒకే సారి పోర్టల్‌లో ప్రవేశించవద్దు

ఒకేసారి భూ యజమానులు తమ భూమి వివరాలు తెలుసుకునేందుకు పోర్టల్‌ను సందర్శించవద్దని మంత్రి పొంగులేటి విజ్ఞప్తి చేశారు. దీనివలన మొత్తం పోర్టల్ ఆగిపోయే ప్రమాదం ఉందన్నారు. అంతేగాక కొంతమంది ఉద్దేశ పూర్వకంగా పోర్టల్‌ను స్టక్ చేయాలని భావిస్తే తగు చర్యలు తీసుకోవాలంటే ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారని మంత్రి తెలిపారు.

కేంద్రప్రభుత్వ ఎన్ ఐ సి ఆధ్యర్యంలో నిర్వహించే పోర్టల్ లో ఆధునిక అంశాలను జోడిస్తూ అత్యాధునిక వెర్షన్‌ను ప్రజలకు అందించే ప్రయత్నాలు సాగుతున్నాయి. రిజిస్ట్రేషన్లకు ఆటంకం లేకుండా పోర్టల్ అభివృద్ధి సాగుతుంది.

వచ్చేనెల మొదటివారంలో గ్రామ రెవెన్యూ పాలనా అధికారులను అమలులోకి తెస్తాం. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభించాం.

గతంలో ధరణిని తీసుకువచ్చిన సమయంలో దాదాపు 4 నెలల పాటు రిజిస్ట్రేషన్లు నిలిపివేశారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా క్రమ క్రమంగా పోర్టల్‌ను అభివృద్ధి చేస్తున్నాం.

రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి చట్టం, పోర్టల్ అమలుకు సంబంధించి ఎంపిక చేసిన ప్రయోగాత్మక గ్రామాలలో స్వయంగా తాను పర్యటిస్తానని మంత్రి పొంగులేటి వెల్లడించారు. అదేవిధంగా సంబంధిత మంత్రులు కూడా పర్యటిస్తారని తెలిపారు.అదేవిధంగా కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహనా సదస్సులు నిర్వహించేందుకు నిర్ణయించాం. భూభారతిలో ఎమ్మార్వో స్థాయి నుంచి సిసిఎల్ వరకు సుమారు ఐదు స్థాయిలలో భూ సమస్యల పరిష్కారానికి వీలుగా అధికారాలు వికేంద్రీకరణ చేశాం. అంతేగాక ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల సంఖ్య ఆధారంగా ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తాం. తర్వాత కాలంలో సమస్యలు తగ్గితే ట్రిబ్యునల్స్‌ను కుదిస్తాం. ధరణిలో గతంలో ఉండే 33 మాడ్యూల్స్‌ను ఆరు మాడ్యూల్స్‌కు తగ్గించామని దీనివలస అందరికీ ఈ పోర్టల్ సులభతరంగా ఉంటుందన్నారు.

## హైవేల అభివృద్ధికి రూ. 10 లక్షల కోట్లు : నితిన్ గడ్కరీ

మొదటి పేజీ తరువాయి...

రాబోయే రెండేళ్లలో, ఈశాన్యంలోని రహదారులు అమెరికా రోడ్లతో సమానంగా ఉంటాయి" అని గడ్కరీఅన్నారు. ఈశాన్య ప్రాంతంలో రోడ్డు మౌలిక సదుపాయాలను పెంచాల్సిన అవసరం ఉందని, దాని కఠినమైన భూభాగం, సరిహద్దులకు దగ్గరగా ఉండటం వల్ల తక్షణం దీనిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోని అత్యుత్తమ రహదారులతో సరిపోయేలా దేశ మౌలిక సదుపాయాలను తీవ్రంగా మార్చడం మా ప్రయత్నం అన్నారు. మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, రాజస్థాన్, ఢిల్లీతో సహా అన్ని రాష్ట్రాల్లో పనులు జరుగుతున్నాయని తెలిపారు. తూర్పు రాష్ట్రాలలో 784 హైవే ప్రాజెక్టులు రూ. 3,73,484 కోట్ల అంచనా వ్యయంతో అమలు చేయనున్నామని, 21,355 కి.మీ. పొడవునా విస్తరించి ఉన్నాయని గడ్కరీ చెప్పారు. వాటిలో రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ, భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ , జాతీయ రహదారులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. "ప్రస్తుతం మా వద్ద అస్సాంలో రూ. 57,696 కోట్లు, బీహార్‌లో దాదాపు రూ. 90,000 కోట్ల విలువైన ప్రాజెక్టులు ఉన్నాయి. పశ్చిమ బెంగాల్‌లో రూ. 42,000 కోట్లు, జార?ండ్‌లో దాదాపు రూ. 53,000 కోట్లు, ఒడిశాలో దాదాపు రూ. 58,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను కూడా మేము చేపడుతున్నాము" అని గడ్కరీ సూచించారు. నాగ్‌పూర్‌లో రూ. 170 కోట్ల వ్యయంతో సామూహిక వేగవంతమైన రవాణా పైలట్ ప్రాజెక్ట్ జరుగుతోందని ఆయన వెల్లడించారు. "ఈ ప్రాజెక్టులో 135 సీట్ల బస్సు ఉంటుంది, ఇది కాలుష్యం కలిగించని ఇంధన వనరులతో నడుస్తుంది. ఇది చాలా ఖర్చుతో కూడుకున్నదని భావిస్తున్నారు. విజయవంతమైతే, ఢిల్లీ-జైపూర్ స్ట్రెచ్‌తో సహా దేశవ్యాప్తంగా ఉన్న ముఖ్యమైన మార్గాల్లో బిల్డ్-ఆపరేట్-ట్రాన్స్‌ఫర్ మోడల్ కింద దీనిని పునరావృతం చేస్తారు" అని నితిన్ గడ్కరీ అన్నారు. జాతీయ రహదారుల నెట్‌వర్క్ పొడవు భారీగా విస్తరించిందని, మార్చి 2014లో 91,287 కి.మీ నుండి ప్రస్తుతం 1,46,204 కి.మీ.కు పెరిగిందని, ప్రమాణాలలో మెరుగుదల ఉందని కేంద్ర మంత్రి తెలిపారు. రెండు లేన్ల కంటే తక్కువ ఉన్న జాతీయ రహదారుల నిష్పత్తి బాగా పడిపోయింది,మొత్తం నెట్‌వర్క్‌లో 30 శాతం నుండి కేవలం 9 శాతానికి తగ్గిందని ఆయన అన్నారు. 2024-25లో, NHAI 5,614 కి.మీ జాతీయ రహదారులను నిర్మించింది, దాని లక్ష్యమైన 5,150 కి.మీ.ను అధిగమించిందని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు.

## పరిశోధక విద్యార్థులకు ఫెల్లోషిపులు ఇవ్వాలి

హైదరాబాద్, ఏప్రిల్ 13 (ప్రజాకలం ప్రతినిధి):



ఉస్మానియా యూనివర్సిటీలో మహానీయుల జయంతి ఉత్సవాలలో భాగంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన మంత్రి వర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారిని కలిసి విశ్వ విద్యాలయాలలోని పలు సమస్యలు పరిష్కరించాలని అంతేకాకుండా గత పదిహేను సంవత్సరాలుగా భర్తీకి నోచుకోకుండా ఉన్న టీచింగ్ మరియు నాన్ టీచింగ్ మరియు ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ ఉద్యోగాలను యూజీసీ నిబంధనల మేరకే భర్తీ చేయాలని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి మంత్రి గారిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

# ఆద్యంతం ఉత్సాహభరితం

## ఆటిజం సమగ్రత కోసం వాక్ ఏ వేవ్ 2.0..





హైదరాబాద్, ఏప్రిల్ 13 (ప్రజాకలం ప్రతినిధి):

ఆత్మీయతతో కూడిన, ఉత్సాహభరితమైన వాక్ ఏ వేవ్ 2.0 కార్యక్రమం ఆదివారం ఉదయం గచ్చిబౌలీ స్టేడియంలో జరిగింది. ఈ కార్యక్రమంలో 3వేల మందికి పైగా స్వచ్ఛందంగా పాల్గొన్నారు. అక్కడికి వచ్చినవారంతా ఆటిజంపై అవగాహన, అంగీకారం, సమగ్ర చేర్పునకు సంఘీభావంగా నిలిచారు. అలా ఈ కార్యక్రమం అందరిని ఒక్కతాటిపై ఉంచి, సమాజంలో లోతైన స్ఫూర్తిని నింపింది.

మర్వం – రెసొనేటింగ్ రెసిలియన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం, కుటుంబాలు, నిపుణులు, ఉపాధ్యాయులు, సోషల్ మీడియా స్టార్‌లు, సంస్కరణవాదుల నుంచి నగరవ్యాప్తంగా అద్భుత స్పందనను పొందింది. ఈ కార్యక్రమానికి నటి పాయల్ రాధాకృష్ణ, పద్మశ్రీ డాక్టర్ మంజుల అనగాని, టీఎస్ఎంసీ అధ్యక్షురాలు డాక్టర్ ప్రతిభ, డాక్టర్ మిన్హాజ్, డాక్టర్ లోకేశ్, ఆర్జే షదాబ్ హాజరయ్యారు. వారు ఈ కార్యక్రమ లక్ష్యానికి గొంతు కలిపి మద్దతు తెలిపారు. ఆటిజాన్ని ఒక లోపంగా కాకుండా, ప్రపంచాన్ని



అధ్యయనం చేసే ఒక భిన్నమైన, శక్తివంతమైన విధానంగా అంగీకరించే దిశగా మార్చేందుకు 2కే వాకథాన్‌ను నిర్వహించారు. ఈ నడక ఒక అలగా మారి, న్యూరోడైవర్స్, న్యూరోటిపికల్ వ్యక్తులు కలిసి నడిచి, డ్యాన్స్ చేసే, ఒకే లక్ష్యంతో ఉత్సాహంగా జరుపుకునే సామూహిక వేదికగా మారింది. దీంతో ఆ ఉదయమంతా ఉల్లాసభరితంగా, ఆనందకర కార్యకలాపాలతో సందడిగా సాగింది. విజయ తుపురాణి నేతృత్వంలో ఎనర్జీతో నిండిన డాన్స్‌హిట్ సెషన్, సుధా రమణి కథ చెప్పడం, రోహిణి జయంతి చేసిన మనోహరమైన బొమ్మల షో ప్రత్యేక ఆకర్షణలుగా నిలిచాయి.

రంగుల హరివిల్లులా కార్నివాల్, ఆటలు, సృజనాత్మక స్టాల్స్ కుటుంబాలను ఎంతో ఆకర్షించాయి. ఈ వేడుకలో ఉత్సాహం, అనుబంధం కలిసిపోయాయి. అభిమానిక యాదవ్, నమ్రతా సద్వాని, హానా రహ్మాన్, ఫరాజ్ సిద్ధిఖి వంటి ప్రముఖులు వాక్ అంబాసిడర్లుగా చేరారు. వేదిక సాక్షిగా వారంతా ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపి, తమ గొంతు కలిపారు.

మర్వం వ్యవస్థాపకులు డాక్టర్ నవత్ లఖాని మాట్లాడుతూ.. "ఎదుగుతున్న పిల్లలకు స్నేహితులు, కుటుంబం మద్దతు ఉంటుందనే భరోసాతో తల్లిదండ్రులు ఉంటారు. కానీ ఆటిజం ఉన్న పిల్లల తల్లిదండ్రులకు ఆ భరోసా సులభంగా లభించదు. సమాజం ముందుకు రావాల్సిన సమయం ఇది. కేవలం సానుభూతితో కాదు, న్యూరోడైవర్స్‌తో బాధపడుతున్న ప్రతి వ్యక్తిని.. తాము ఈ సమాజంలో భాగమని గుర్తించేలా చేయాలి" అని పేర్కొన్నారు.

ప్రధాన స్రవంతి నుంచి న్యూరోడైవర్స్ వరకు, నగరంలోని పాఠశాలలు అసాధారణ బలాన్ని, ఐక్యతను ప్రదర్శించాయి. వాక్ ఏ వేవ్ 2.0ను హైదరాబాద్‌లో అత్యంత స్మరణీయ, సమగ్ర ఉద్యమంగా తీర్చిదిద్దడంలో కీలకంగా నిలిచాయి. సమాజమంతా ఒక్కటైనప్పుడు, ప్రతి వ్యక్తిని వారి సహజ స్వరూపంలో గుర్తించి, అర్థం చేసుకుని, సంతోషంగా ఆదరించే లోకాన్ని నిర్మించగలమనే విషయాన్ని ఈ కార్యక్రమం బలంగా నిరూపించింది.

## అంబేద్కర్ దేహాన్ని తరలించేందుకు పైసలడిగిన నీచ చరిత్ర కాంగ్రెస్ దే

మొదటి పేజీ తరువాయి...

అంబేద్కర్ చిత్రపటాలు, కాషాయ జెండాలతో కార్యకర్తలు నిర్వహించిన బైక్ ర్యాలీలో బండి సంజయ్ పాల్గొన్నారు. స్వయంగా బైక్ నడుపుతూ అంబేద్కర్ స్టేడియం, కోతిరాంపూర్, కమాన్ చౌరస్తా, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, గీతాభవన్, సర్క్యూట్ గెస్ట్ హౌజ్ మీదుగా కోర్టు చౌరస్తాకు చేరుకున్నారు. అనంతరం అక్కడ బీజేపీ నాయకులతో కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మంచి నీళ్లతో శుద్ధి చేశారు. జై భీమ్... జై బీజేపీ అంటూ నినాదాలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే.... దేశవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నాం. అందులో భాగంగా అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేయడమే అంబేద్కర్ గొప్ప చరిత్రను భావితరాలకు తెలియజేయడమే. మనలోని అజానాన్ని పారదోలి వెలుగులు నింపుకునేలా చేయడమే. ఆయన ఆశయాలను కొనసాగించడమే.



అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్. అంటరానితనాన్ని పాతాళానికి తొక్కి కుల రక్కసిని కూకటివేళ్లతో పెకలించేందుకు తన జీవిత సర్వస్వాన్ని ధారపోసిన మేధావి. భారత ప్రజాస్వామ్యానికి దిక్సూచి. అణగారినవర్గాల ఆత్మగౌరవ పతాకం అంబేద్కర్. అతిపేద దళిత కుటుంబంలో పుట్టి తిండి కోసం అనేక తిప్పలు పడ్డ వ్యక్తి. ఎంత ఆకలి వేసినా ఒక్క పూటే భోజనం తింటూ చదువుకున్న మహనీయుడు. స్కూల్లో చదవనీయకుండా వెలివేసినా చదువును ఆపలేదు.. ఉన్నత చదువు కోసం 10 ఏళ్ల జీవితాన్నే బరోడా మహారాజు దగ్గర ఫణంగా పెట్టిన గొప్ప నాయకుడు. శ్యామాప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఆలోచనా విధానాన్ని బలపర్చిన వ్యక్తి అంబేద్కర్. దేశ విభజనను, జమ్మూకాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తిని వ్యతిరేకించారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు బీజేపీ తూ.చ తప్పకుండా క్రుషి చేస్తున్న ప్రభుత్వం నరేంద్రమోదీదే... భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేసింది. దళితుడైన రామ్ నాథ్ కోవింద్, ఆదివాసీ ముర్ముకు రాష్ట్రపతి పదవితో గౌరవించింది. 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు కేబినెట్ లో చోటు కల్పించింది. NCBC (జాతీయ బీసీ కమిషన్) కు రాజ్యాంగ బద్ధత కల్పించింది. ఏటా 1.25 లక్షల మంది దళితులను పారిశ్రామికవేత్తలుగా మారుస్తోంది. బీజేపీ క్రుషితోనే అంబేద్కర్ కు భారతరత్న అవార్డుతో గౌరవమిచ్చింది. అంబేద్కర్ స్మారక స్టాంపు, బిల్లుల విడుదల. పార్లమెంటులో అంబేద్కర్ చిత్రపటం, సుప్రీంకోర్టు, న్యాయమంత్రిత్వ శాఖలో విగ్రహాల ఏర్పాటు చేసిన ఘనత బీజేపీదే. 2023లో నారీ శక్తి వందన్ బిల్లు (33% రిజర్వేషన్లు) ప్రవేశపెట్టడం... ఆర్టికల్ 370 రద్దు చేయడం బీజేపీ ఘనతే.కానీ అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా అవమానించింది. 1951లో హిందూకోడ్ బిల్లు, సామాజిక న్యాయ సాధికారత అంశాలపై అంబేద్కర్ అభిప్రాయాలను నెహ్రూ వ్యతిరేకిస్తే మనస్తాపానికి గురై న్యాయ శాఖ మంత్రి పదవికి అంబేద్కర్ రాజీనామా చేశారు. ఆ తరువాత 1952 ఎన్నికల్లో కమ్యూనిస్టులతో కలిసి, 1954 ఉప ఎన్నికల్లో స్వయంగా అభ్యర్థిని నిలబెట్టి అంబేద్కర్ ను ఓడించిన నీచమైన చరిత్ర కాంగ్రెస్‌దే. అంతేగాకుండా అంబేద్కర్‌ను చరిత్రను తగ్గించే కుట్ర చేసింది. భారతరత్న ఇవ్వకుండా అవమానించింది. అంబేద్కర్‌ను ఓడించినోళ్లకు పద్మభూషణ్ ఇచ్చింది. ఆఖరికి అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనీయకుండా ముంబయికి తరలిస్తే...విమాన చార్జీలను చెల్లించాల్సిందిగా అంబేద్కర్ భార్యకు రశీదు పంపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ దే.

## బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు
# కర్రు కాల్చి వాత పెట్టాలి

మొదటి పేజీ తరువాయి...



ఈ సమావేశానికి హాజరైన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ రెండు ఢిల్లీ పార్టీలు బిజెపి, కాంగ్రెస్ ఒకటేనని ఇక్కడ ప్రజలను దోచి ఢిల్లీకి మూట లు పంపే పార్టీలని తెలిపారు.స్వాతంత్రం వచ్చిన తర్వాత అనేక పార్టీలు పుట్టుకొచ్చిన ఏ పార్టీ కూడా నిలబడలేద అని రెండే రెండు పార్టీలు ఎన్టీఆర్ స్థాపించిన టిడిపి అయితే ఆత్మగౌరవ నినాదంతో కెసిఆర్ స్థాపించిన టిఆర్ఎస్ పార్టీ అని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. హైదరాబాద్ నగరంలో బ్రహ్మాండమైన తీర్పును ప్రజలు ఇచ్చారని దినికి ధన్యవాదాలు అన్నారు. రాష్ట్రంలో ఎవరు సంతోషంగా లేరని కేవలం రేవంత్ రెడ్డి తప్ప వారి మంత్రివర్గంలో మంత్రులు కూడా సంతోషంగా లేరని చెప్పారు.జాగ్రత్తగా భవిష్యత్తులో కెసిఆర్ కు గులాబీ జెండాకే ఓటు వేయాలని రేవంత్ మోసపూరిత మాటలా నమ్మి కాంగ్రెస్ ఓటు వేసి మోసపోయినట్లు మోసపోకుండా రానున్న జిహెచ్ఎంసి ఎలక్షన్లైన ఎమ్మెల్యే,ఎంపీ ఇంకా ఏ ఎన్నికలైనా గులాబీ జెండాను గుర్తుపెట్టుకొని పార్టీని నిలబెట్టాలని కోరారు.తెలంగాణకు శ్రీరామరక్ష గులాబీ జెండా,కెసిఆర్ అని తెలిపారు.హైదరాబాదులో ఈ 16 నెలలో ఒక కొత్త పని కూడా చేపట్టలేదని, మల్కాజిగిరి ఎమ్మెల్యే ఎక్కడ సమస్య ఉన్న అక్కడ సమస్య పరిష్కారానికి ఉంటున్నారని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం తోపాటు అసెంబ్లీలో కూడా స్థానిక సమస్యలపై గళం వినిపిస్తున్న నాయకుడు మర్రి రాజశేఖర్ రెడ్డి అని తన బాధ్యతకు కంకణ భక్తుడై నిర్వహిస్తున్నాడని పేర్కొన్నారు.ఈ సభ కంటే ముందు ఆనంద్ బాగ్ చౌరస్తా నుండి లక్ష్మీ సాయి గార్డెన్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్,బిజెపి పార్టీల నుంచి హేమంత్ పటేల్ తోపాటు యువకులు తదితరులు బిఆర్ఎస్ లో చేరారు.ఈ సభలో ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు,మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్,బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ లు మేకల సునీత రామ యాదవ్,విజయశాంతి శ్రీనివాస్,సబితా అనిల్ కిషోర్ గౌడ్ సబితా అనిల్ కిషోర్,మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ కరంచంద్ మంజుల గౌడ్,అమీనుద్దీన్ మురుగేష్,సూర్యనారాయణ రెడ్డి బద్దం పరశురాం రెడ్డి జేఏసీ వెంకన్న రాము యాదవ్ ఖలీల్,చిన్న యాదవ్,శ్రీరామ్ ఉపేందర్,ఢిల్లీ పరమేష్ ,భాగ్యనంద రావు, సత్తయ్య,నీలం సతీష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

సోమవారం | 14-04- 2025 సంపుటి: 16 , సంచిక: 14, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



## హైవేల అభివృద్ధికి
# 10 లక్షల కోట్లు
### -నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా రహదారులను బలోపేతం చేయడానికి కేంద్రం రాబోయే రెండేళ్లలో రూ. 10 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టాలని యోచిస్తోందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఈశాన్య రాష్ట్రాలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఇక్కడ రోడ్లు అమెరికాలోని రోడ్లకు పోటీగా ఉంటాయని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. మీడియా ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ దేశంలోని మౌలిక సదుపాయాలను ప్రపంచంలోని అత్యుత్తమ మైన వాటికి సరిపోయేలా మార్చడానికి కేంద్రం కృషి చేస్తోందని ఆయన అన్నారు. "ఈశాన్య సరిహద్దు ప్రాంతాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించి, దేశవ్యాప్తంగా రహదారులను బలోపేతం చేయడానికి రాబోయే రెండేళ్లలో రూ. 10 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను చేపట్టాలని మేము యోచిస్తున్నాము.

తరువాయి 2వ పేజీలో...

## భూభారతి చట్టం
# జాతికి అంకితం



- రాష్ట్రంలో 3 పైలట్ మండలాల ఎంపిక
- జూన్ 2 నాటికి రాష్ట్రవ్యాప్తంగా అమలు
- శాసనసభ ఎన్నికలకు భూభారతి రిఫరెండం
- వచ్చేనెల మొదటివారం గ్రామపరిపాలనాధికారులు
- ధరణి పేరిట కొల్లగొట్టిన భూములపై ఫోరెన్సిక్ ఆడిట్
- రిజిస్ట్రేషన్లకు ఆటంకం లేకుండా పోర్టల్ అభివృద్ధి
- రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 13 (ప్రజాకలం ప్రతినిధి): రాష్ట్రంలో అందరి భూములకు భద్రత కల్పించడమే ప్రధాన ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని, భూభారతి పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఆదివారం ఆయన సచివాలయంలోని తన ఛాంబర్‌లో మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సోమవారం ఈ భూభారతి చట్టాన్ని, పోర్టల్‌ను ప్రజలకు అంకితం చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో రైతుల భూముల పరిరక్షణ బాధ్యత ఈ ప్రభుత్వానిదే.

ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అధికారంలో వస్తే ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామని మేమిచ్చిన హామీని విశ్వసించి ప్రజలు మాకు అధికారం కట్టబెట్టారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ధరణిని బంగాళాఖాతంలో వేసి అందరికీ ఆమోదయోగ్యమైన భూ భారతి చట్టాన్ని తీసుకురావడం ఇందులో రెవెన్యూశాఖ మంత్రిగా తనకు భాగస్వామ్యం అయ్యే అవకాశం వచ్చినందుకు తన జన్మ ధన్యమైందన్నారు.

రాష్ట్రంలో తొలుత మూడు జిల్లాలలోని మూడు మండలాలలో ప్రయోగాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలు చేయబోతున్నాం. ఈ మూడు మండలాలలో వచ్చిన ఫలితాలను దృష్టిలో పెట్టుకొని జూన్ 2వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. భూభారతి చట్టం 2029 శాసనసభ ఎన్నికలకు మాకు రిఫరెండమని గతంలో శాసనసభలోనే ప్రకటించడం జరిగిందని, ఇప్పుడు కూడా మరో మారు స్పష్టం చేస్తున్నానని తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...



## ఏ దేశంలో లేని కుల వ్యవస్థ
# మన దేశంలోనే ఉన్నది

- భారత రాజ్యాంగం, సుప్రీంకోర్టు తీర్పు వల్లనే ఈ వర్గీకరణ సాధ్యమైనది
- వర్గీకరణకు యావత్తు సమాజం సహకారం అందించింది
- మాకు సహకరించిన సమాజానికి ఎప్పుడూ కృతజ్ఞతగా ఉంటాం
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ గ్రహీత మంద కృష్ణ మాదిగ

ఖమ్మం ఏప్రిల్ 13 (ప్రజాకలం ప్రతినిధి): ప్రపంచవ్యాప్తంగా భూమి లేని వారైనా ఉన్నారు కానీ ఏ దేశంలో లేని కుల వ్యవస్థ మనదేశంలోని ఉందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ గ్రహీత శ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. మండల పరిధిలోని వల్లభి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదట హైదరాబాదు నుండి కోదాడ మీదుగా వల్లభి గ్రామానికి చేరుకొని ప్రధాన సెంటర్ నుండి సీతారాముల దేవస్థానంలో పూజలు నిర్వహించి కాలినడకన ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని విగ్రహాన్ని ఆవిష్కరించి సభలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా భారతదేశంలో ముగ్గురు మహనీయులు జన్మించారని ఆ ముగ్గురు మహాత్మ జ్యోతిరావు పూలే, జగ్జీవన్ రావ్ , డాక్టర్ అంబేద్కర్ మహనీయుల కుటుంబాలకు మనమెంతో రుణపడి ఉన్నామని తెలిపారు. ఆ ముగ్గురు పుట్టకపోతే ఈ వర్గాలకు ఈమాత్రం కూడా అవకాశాలు దొరికేవి కావన్నారు. కొన్ని కులాల వారే సంపద కలిగి ఉండాలని, స్వేచ్ఛగా తిరగాలని, సేవ చేయాలని ఈ దేశ సంస్కృతిలోనే ఉందని, కానీ వేల సంవత్సరాల క్రితం పుట్టిన మనల్ని ఈనాటికి అంటరాని వారిగానే చూడటం ఈ దేశంలో మాత్రమే ఉందని ఆవేదన చెందారు.

తరువాయి 2వ పేజీలో...



# మారణహోమం
### -సూడాన్‌లో 114 మంది పౌరులు మృతి

ఖార్టూమ్: పశ్చిమ సూడాన్‌లోని నార్త్ డార్ఫర్ రాష్ట్ర రాజధాని ఎల్ ఫాషర్‌లో పారామిలిటరీ రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ దాడులు నిర్వహించాయి. ఈ దాడుల్లో 144 మంది పౌరులు మరణించారని స్థానిక అధికారి ఒకరు ప్రకటించారు. జామ్జామ్ ప్రాంతంలో పౌరుల శిబిరాలపై రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ జరిపిన క్రూరమైన దాడి దాడుల్లో 100 మంది మృతి చెందారు. డజన్ల కొద్దీ మంది గాయపడ్డారు" అని నార్త్ డార్ఫర్ రాష్ట్ర ఆరోగ్య అధికారి డైరెక్టర్ జనరల్ ఇబ్రహీం ఖాతిర్ మీడియాతో అన్నారు. అబూషాక్ శిబిరంపై జరిపిన మరో దాడిలో 14 మంది పౌరులు మృతి చెందగా, పలువురికి గాయాలయ్యాయని ఆయన పేర్కొన్నారు.

జామ్జామ్ శిబిరంలో మరణించిన వారిలో తొమ్మిది మంది శిబిరంలో ఫీల్డ్ హాస్పిటల్ నిర్వహిస్తున్న ప్రభుత్వేతర సంస్థ రిలీఫ్ ఇంటర్నేషనల్ ఉద్యోగులు ఉన్నారని ఖాతిర్ వెల్లడించారని జిన్హువా వార్తా సంస్థ నివేదించింది. అబూ షాక్ శిబిరంపై ఆర్ఎస్ఎఫ్ జరిపిన భారీ షెల్లింగ్ ఫలితంగా శనివారం 40 మంది పౌరులు మరణించారని, వందలాది మంది గాయపడ్డారని స్వచ్ఛంద సేవకుల బృందం ఎమర్జెన్సీ రూమ్ ఒక ప్రకటనలో తెలిపింది. దాడులకు సంబంధించి ఆర్ఎస్ఎఫ్ ఇంకా స్పందించలేదు. మే 10, 2024 నుండి, ఎల్ ఫాషర్‌లో సుడానీస్ సాయుధ దళాలు , ఆర్ఎస్ఎఫ్ మధ్య భీకర పోరాటం జరుగుతున్న విషయం తెలిసిందే. ఐక్యరాజ్యసమితి ఉదహరించిన సంక్షోభ పర్యవేక్షణ సమూహం అయిన ఆర్మ్డ్ కాన్ఫ్లిక్ట్ లొకేషన్ అండ్ ఈవెంట్ డేటా ప్రకారం, 2023 ఏప్రిల్ మధ్యకాలం నుండి సూడాన్ ఎస్ఏఎఫ్, ఆర్ఎస్ఎఫ్ మధ్య వినాశకరమైన సంఘర్షణలో 29,600 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.



# వనజీవి రామయ్య అంత్యక్రియలు పూర్తి

ఖమ్మం ఏప్రిల్ 13 (ప్రజాకలం ప్రతినిధి): హరిత పోరాట యోధుడు, పద్మశ్రీ వనజీవి రామయ్య అంత్యక్రియలు ఆదివారం అంత్యక్రియలు పూర్తయ్యాయి. ఏదులాపురం పరిధి రెడ్డిపల్లి శ్మశానవాటికలో రామయ్య అంత్యక్రియలు నిర్వహించారు. వనజీవి రామయ్య పార్థివదేశాన్ని కుటుంబసభ్యులు ఖననం చేశారు. వనసంరక్షకుడికి అటవీశాఖ అధికారులు ఘనంగా నివాళులర్పించారు. ఖననం చేసిన ప్రాంతంలో కుటుంబ సభ్యులు, అటవీ శాఖ అధికారులు మొక్కలు నాటారు. అంతకుముందు రామయ్య పార్థీవ దేహానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాళులర్పించారు. రామయ్య ఆశయ సాధనకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వనజీవి రామయ్య 87 సంవత్సరాల వయసులో ఖమ్మం గ్రామీణ మండలంలోని రెడ్డిపల్లెలోని తన నివాసంలో నిద్రలోనే మరణించారు. రామయ్య కోటి మొక్కలను నాటారు. ప్రకృతి పట్ల ఆయనకున్న ప్రేమకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 2017లో నాల్గవ అత్యున్నత పౌర పురస్కారం పద్మశ్రీ తో సత్కరించింది. రామయ్య మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, జిల్లా మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంతాపం వ్యక్తం చేయగా, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గ్రామాన్ని సందర్శించి ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు.

## సమస్యల పరిష్కారంలో
# ముందుంటా
### -ఎంపీ ఈటెల రాజేందర్



మల్కాజిగిరి,ఏప్రిల్ 13(ప్రజా కలం ప్రతినిధి) మీ సమస్యల పరిష్కారంలో మీరు గెలిపించుకున్న ఎంపీగా నా కర్తవ్యాన్ని నేను సూచ తప్పకుండా నెరవేరుస్తానని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ తెలిపారు. మల్కాజిగిరి నియోజకవర్గం నేరేడుమిరెడ్డి డివిజన్ పరిధిలోని నేరేడ్మెట్ డివిజన్ కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డితో కలిసి అమ్ము గూడా,యాప్రాల్ గ్రేవ్ యాడల అభివృద్ధి పనులను ఆదివారం ఎంపీ ఈటెల రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 14 మహనీయుని పుట్టినరోజు తో పాటు తమిళ రాష్ట్ర ఏర్పాటు అయిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్నానని తమిళులు ఆలయ నిర్మాణాల లో నిష్ణాతులై ఉంటారని ఆలయాలను సుందరంగా పరిశుభ్రంగా ఉంచటంలో మీకు మీరే సాటి అని తెలిపారు.

తరువాయి 4వ పేజీలో...



## బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు
# కర్రు కాల్చి వాత పెట్టాలి

- బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మల్కాజిగిరి,ఏప్రిల్ 13 (ప్రజా కలం ప్రతినిధి) సందర్భము ఏదైనా బిజెపి కాంగ్రెస్ పార్టీలకు కర్రు కాల్చి వాత పెట్టాలని ఢిల్లీకి దోచి పెట్టే పార్టీలు ఈ రెండు అని కెసిఆర్ కు ఉన్న ప్రేమ తెలంగాణ మీద బిజెపి కాంగ్రెస్ కు ఉంటదా అని కేటీఆర్ అన్నారు.మల్కాజిగిరి లక్ష్మీ గార్డెన్ లో మల్కాజిగిరి ఎంఎల్ఏ మర్రి రాజేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన వరంగల్ లో జరుగనున్న బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేయడంలో భాగంగా సన్నాహ సమావేశం జరిగింది

తరువాయి 2వ పేజీలో...



## అంబేద్కర్ దేహాన్ని తరలించేందుకు పైసలడిగిన
# నీచ చరిత్ర కాంగ్రెస్ దే

- అంబేద్కర్ చరిత్రను తగ్గించేందుకు అనేక కుట్రలు చేసింది
- కుట్రలు చేసి అంబేద్కర్ ను రెండుసార్లు ఓడించింది
- భారతరత్న ఇవ్వకుండా అవమానించిన చరిత్ర డూప్లికేట్ గాంధీ కుటుంబానిదే
- అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ
- కాంగ్రెస్ పై నిప్పులు చెరిగిన బండి సంజయ్
- కరీంనగర్ లో బీజేపీ కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ
- అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసిన బండి సంజయ్

కరీంనగర్ ఏప్రిల్ 13 (ప్రజాకలం ప్రతినిధి): అణగారిన వర్గాల్లో వెలుగులు నింపడంతోపాటు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఫరిఢవిల్లేలా రాజ్యాంగాన్ని రచించిన భారత అంబేద్కర్ ను అడుగడుగున అవమానించిన చమైన చరిత్ర కాంగ్రెస్ దేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. అంబేద్కర్ అంత్యక్రి యలు ఢిల్లీలో జరగనీయకుండా ముంబయికి తరలించిన కాంగ్రెస్ పార్టీ ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీలు చెల్లించాలంటూ అంబేద్కర్ సతీమణికి బిల్లులు పంపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ దేనని విమర్శించారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం వద్దకు వచ్చారు.

తరువాయి 2వ పేజీలో...



# సమస్యల పరిష్కారంలో ముందుంటా

## -ఎంపీ ఈటెల రాజేందర్

మొదటి పేజీ తరువాయి...

సనాతన ధర్మాన్ని ముందు ఉంచడంలో మోడీ ఎలా ముందుకు వెళు_న్నారో చూడవచ్చును అన్నారు. భాషలు వేరైనా భిన్నత్వంలో ఏకత్వం లాగా కలిసి ఉంటున్నామని మీ ఐక్యత తెలంగాణ ఉద్యమంలో కూడా ఎంతో గొప్పదని తమిళ గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటరర్ శ్రావణ్,సునీత శేఖర్ యాదవ్,ఆర్.కె. శ్రీను,కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి,పరమేష్, ఆదిత్య,సత్యనారాయణ, శ్యామ్,సుధాకర్,గోపు రమణ రెడ్డి,అకారం సాయి,పరాస్ జైన్,దినేష్,ప్రసన్న,ధన లక్ష్మి, సుదర్శిని,నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

## జర్నలిస్టు సంఘాల సమ్మేళనంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బండారు రాజు

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 13.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని, దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బండారు రాజు అన్నారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జేపీసీ కన్వీనర్ మోహన్ బైరాగి, రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జర్నలిస్టు సంఘాల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాషపోగు జాన్ సూచనల మేరకు కార్యక్రమంలో పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు. తొలిదశ తెలంగాణ, మలిదశ తెలంగాణ ఉద్యమంతో పాటు నక్సలైట్ ఉద్యమంలో కూడా అసువులుబాసింది దళితులేనని పేర్కొన్నారు.

దళిత జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పుట్ట రాజు, ఉపాధ్యక్షుడు మన్నె గణేశ్, ఊషనగళ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు

## "జై భీమ్"



(అంబేద్కర్ గారికి వందన సమర్పణ)
అమారుడా అంబేద్కరా వందనం
జ్ఞానజ్యోతి అంబేద్కరా విన్నపం
బహుజనులకు వెలుగువు...
బడుగులకు బాటవు...
నిమ్మజాతి కోటవు...

అమరుడా

చీకటిని చిదిమిన అక్షరసూర్యుడవు నీవయ్యా...
వెలుగుకే వెలుగుగా అక్షరమైనవయ్యా ...
అజ్ఞానపుదారులను అధిగమించినవయ్యా...
విజ్ఞానపు బతుకులను పొందుపరిచినవయ్యా...

అమరుడా

మూఢనమ్మకాలను బూటకమాన్నవయ్యా...
సత్యాన్ని గ్రహించి బదులు కోరినావయ్యా...
మనుధర్మశాస్త్రాల నిగ్గుతేల్చినవయ్యా...
సమత ధర్మానికి బాట లేచినవయ్యా...

అమరుడా

నీ త్యాగం మరువ మయ్యా...
నీ బాటను విడి మాయ్యా...
మా సారథి నీవేనయ్యా...
నిన్ను మరిచి ఉండామాయ్యా...

అమరుడా

కవి రాజా

# అణగారిన జనం హక్కుల సారధి పీడిత తాడితుల పక్షన వారధి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.



పాలేరు ఏప్రిల్ 13( ప్రజా కలం న్యూస్ ) అణగారిన జనం హక్కుల సారధి పీడిత తాడితుల పక్షన వారధి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. చదువుల తల్లి ముద్దుబిడ్డ. మహారాష్ట్ర లో ఉదయించిన ఉద్యమశీలి మన అంబేద్కర్. దళితుల బతుకుల్లో ఊరంబడి బతుకుల్లో వెన్నెల కురిపించేను రాజ్యాంగ హక్కులను ఇచ్చి భోధించు సమీకరించు పోరాడి సాధించమన్న.కడు పేదరికం నీడలా వెంటాడుతున్న విజ్ఞానాన్ని ప్రోడిచేసి బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఉన్నత శిఖరాన్ని చేరుకున్న అంబేద్కర్ అందరికి ఆదర్శప్రాయుడు. అవమాలతో కృంగక సముద్ర కెరటమై ఎగిసిపడి తనంటే ఏమిటో తెలిపిన సంకల్ప శీలి అంబేద్కర్. తరతరాకు తరగని జ్ఞాన సంపద అంబేద్కర్. మార్గదర్శి అంబేద్కర్. ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం, వెంకటాపురం గ్రామం, కవి మందుల వీరభద్రం.

# అంబేద్కర్ ప్రతిభ అవార్డుల ప్రధానోత్సవంలో పాల్గొన్న శాసనమండలి సభ్యులు బుగ్గారపు దయానంద్ గుప్తా

## తెలంగాణ మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు. బేర బాలకిషన్




బాలాపూర్, ఏప్రిల్ 13,(ప్రజా కలం)

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సరూర్నగర్ పట్టణంలో తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన వారికి "అంబేద్కర్ ప్రతిభ అవార్డుల " ప్రధానోత్సవ కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు బుగ్గారపు దయానంద్ గుప్తా తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గంధం రాములు టీజేఎస్ నాయకుడు పల్లె వినయ్ కుమార్ తెలంగాణ ప్రైవేట్ టీచర్ సంఘం నాయకులు బయ్య శివరాజ్, ఇస్మాయిల్, అజయ్ కార్తీక్, మాధవి, శ్రీనివాసన్, కొత్తపేట లైన్స్ క్లబ్ అధ్యక్షులు విజయ రంగా లతో కలిసి అవార్డుల ప్రధానోత్సవం లో పాల్గొన్న తెలంగాణ మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు. బేర బాలకిషన్ (బాలన్న)ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు బుగ్గారపు దయానంద గుప్తా మాట్లాడుతూ దేశంలో అన్నగారిన వర్గాల కోసం తన జీవితాన్ని సర్వస్వం త్యాగం చేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆ మహానుభావుని పేరుతో అవార్డులు ఇవ్వడం చాలా గొప్ప విషయమని అవార్డులు తీసుకున్న వాళ్ళందరూ గ్రామాలలో సమాజ సేవ చేయాలని ప్రైవేటు ఉద్యోగులు ప్రైవేట్ టీచర్ల సమస్యలు తన దృష్టికి తీసుకొని వస్తే తప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కృషి చేస్తానని నిర్వహకులకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నల్లల శివకుమార్.. మహేశ్వరం ఎల్బీనగర్ నియోజకవర్గం లతో పాటు పలువురు ప్రైవేట్ పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

అడ్డగూడూర్/ఏప్రిల్ 13(ప్రజాకలం ప్రతినిధి)

అడ్డగూడూర్ మండల పరిధిలో ని ఆజింపేట గ్రామానికి చెందిన ఇటికాల సోమలక్ష్మి, ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. మృతురాలి కుటుంబానికి, 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఆజింపేట గ్రామశాఖ అధ్యక్షులు, కన్నెబోయిన లింగస్వామి యాదవ్,ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్, ఇటికాల స్వామి, మాజీ ఎంపీటీసీ నిమ్మల వీరస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రేషన్ డీలర్ T సుధాకర్ రెడ్డి, బైలిక వెంకన్న, ఇటికాల అయోధ్య, బోడ వెంకన్న కన్నెబోయిన సైదులు, బి.ఆర్.ఎస్ నాయకులు, ఇటికాల అంజయ్య, రామచంద్రు, యాదగిరి, కన్నెబోయిన బాలయ్య, వెంకన్న యూత్ కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన ప్రవీణ్ శ్రీనివాస్,పోగుల పోగుల సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల సంఘం వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి

తుర్కపల్లి, ఏప్రిల్ 13(ప్రజాకలం ప్రతినిధి)

సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఆలేరు



ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వార్షికోత్సవ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22న భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ లో జిల్లా గ్రామీణ వైద్యుల సంఘం 8 వ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు అధిక సంఖ్యలో గ్రామీణ వైద్యులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కందిగట్ల లక్ష్మయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిసికె నర్సింగరావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శంకర్, తుర్కపల్లి మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు పెండెం రవి ,యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు మల్లేష్, గుండాల మండల అధ్యక్షుడు వెంకన్న, సీనియర్ గ్రామీణ వైద్యుడు పెంటయ్య, సోమ లింగాచారి పాల్గొన్నారు

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

ఏర్గట్ల ప్రజాకలం: మండల కేంద్రానికి చెందిన మెరుగు అజయ్, తునికి కల్పన అన్వర్ పాషా,జిట్టవోయిన శ్రీనివాస్ లకు 1,26,000 రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిదుల నుండి 4 చెక్కులను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోల్ల శివకుమార్ లబ్దిదారులకు అందజేశారు. ఆరోగ్యం బాగోలేక దవాఖానాలో చికిత్స చేయించుకొని వైద్య బిల్లులను తీసుకొని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ దృష్టికి తీసుకువెళ్ళగా వెంటనే స్పందించి చెక్కులు మంజూరు చేసి ఇప్పించినందుకు



ఏర్గట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండల కేంద్రానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులు మంజూరు అయినవని, రెండు మూడు రోజులలో వాటిని పంపిణీ చెయ్యడం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోల్ల శివకుమార్ తెలపారు. లబ్ధిదారులకు ఎలాంటి ఖర్చులు కాకుండా వారి ఇంటికెళ్లి చెక్కులను అందచేయటం జరుగుతుందని అన్నారు. రేవంతన్న కాంగ్రెస్ పాలన అంటేనే ప్రజాపాలనకు ఇలాంటి సంక్షేమం పథకాలు త్వరగా మంజూరు ఇప్పించి పేద మధ్య తరగతి కుటుంబాలను ఆదుకోవటమే ఇదే నిదర్శనం అన్నారు. ఇట్టి కార్యక్రమములో రేండ్ల రాజరెడ్డి,గడ్డం జీవన్,ముస్కు మోహన్, బద్దం లింగారెడ్డి, కూరాకుల బొర్రన్న, ఇందుర్ పెద్ద సాయన్న,ఎండి జమాల్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖ ఆద్వర్యంలో విద్యార్థినిలకు సమ్మర్ క్యాంప్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 13:

నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళా విద్యార్థుల కోసం ఉచిత సమ్మర్ శిక్షణ శిబిరం ఏర్పాటు చేసినట్టు పోలీసు కమిషనర్ సాయిచ్చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 25వ తేదీ నుంచి మే 2వ తేదీవరకు, ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఆర్మూర్ రోడ్డులోగల



ఆర్.బి.వి.ఆర్.ఆర్. పాఠశాలలో శిక్షణ శిబిరం ఉంటుందని, ఉచితంగా అల్పాహారం అందించడం జరుగుతుందన్నారు. అర్హతలు : 9వ తరగతి, 10వ తరగతి, ఇంటర్ విద్యార్థినులు ఇందుకు అర్హులని తెలిపారు.

## రేవంత్ సర్కార్ సన్న బియ్యం ఇవ్వడం ఎంతో ఆనందంగా

# లబ్ధిదారుల ఇంటికెళ్లి వండిన అన్నం తిన్న

## టీయూఎఫ్ఐడిసి చైర్మన్ చల్ల నరసింహారెడ్డి

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి



బాలాపూర్, ఏప్రిల్ 13,(ప్రజా కలం)

రేవంత్ సర్కార్ సన్న బియ్యం ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని టీయూఎఫ్ఐడిసి చైర్మన్ చల్ల నరసింహారెడ్డి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి అన్నారు. రేవంత్ సర్కార్ ఇచ్చిన సన్న బియ్యం పథకాన్ని ఎంతగానో హర్షిస్తూ లబ్ధిదారులు ఇంట్లో వండిన అన్నాన్ని స్వయంగా ఇంటికి వెళ్ళి టీయూఎఫ్ఐడిసి చైర్మన్ బడంగ్పేట్ మాజీ మేయర్ వివరాల్లోకెళితే రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని 14 వార్డ్ మల్లాపూర్ గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం లబ్ధిదారులు మల్లాపూర్ గ్రామవాసి బల్గురి విజయమ్మ రవి ఇంట్లో టీయూఎఫ్ఐడిసి చైర్మన్, డీసీసీ అధ్యక్షుడు చల్లా నరసింహ రెడ్డి,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి భోజనం చేస్తూ వారి కుటుంబ సభ్యుల తో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ పేదలు సైతం సన్న బియ్యం తినాలనే సంకల్పంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రజలు హర్షిస్తున్నారని అన్నారు. గతంలో తీసుకున్న బియ్యం తినడానికి వీలుకాకపోవడం తో వాటిని వినియోగించుకోలేక పోయారని ఇప్పుడు పేద కుటుంబాలు స్వయంగా తింటున్నారని అన్నారు. వీటితో పాటు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిత్యావసర వస్తువులు కూడా రేషన్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి గారికి దక్కుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ బొర్రా జగన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నేనవత్ బాలు నాయక్, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, నాయకులు రవి కాంత్ రెడ్డి, సాయి ముదిరాజ్, టేకుల సుధాకర్ రెడ్డి, రంజిత్, ప్రవీణ్, గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎన్ఎస్ఎస్ క్యాంప్...

ఎల్లారెడ్డి ఏప్రిల్ 13 ప్రజా కలం ప్రతినిధి : ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తాండ లో గత వారం రోజులుగా కొనసాగిన ఎన్ఎస్ఎస్ క్యాంపు ఆదివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈ లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడుతూ సమాజ సేవ చేయడం వాలంటీర్లకు దక్కిన అదృష్టమని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన క్యాంపులో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలెంటర్లకు ప్రశంసా పత్రాలు అంద జేసారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ యస్.చంద్రకాంత్, అధ్యాపకులు, వాలంటర్లు పాల్గొన్నారు.





## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### - గత స్మృతులను నెమరు వేసుకున్న 1995 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు

ఎల్లారెడ్డి ఏప్రిల్ 13 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో 1995 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పట్టణంలోని జె ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. సుమారు 30 ఏళ్ల తర్వాత కలిసిన మిత్రులు గత జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంగా గడిపారు. ప్రస్తుతం వారు చేస్తున్న వ్యాపారాల గురించి, ఉద్యోగాల గురించి ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సామూహిక భోజనాలు చేసి తమకు విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి మెమొంటోలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో 1995 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత్ విభూషన్ అవార్డు 2025 అందుకున్న చుక్క గోపాల్ గౌడ్

ఎల్లారెడ్డి ఏప్రిల్ 13 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన చుక్క గోపాల్ గౌడ్ కి భారత్ విభూషన్ అవార్డు 2025 ను అందుకున్నారు. ప్రముఖ




చిత్రకారుడు చుక్క గోపాల్ గౌడ్ కు ముంబాయి సంస్థ నేషనల్ ఆర్టిస్టుగా గుర్తించి అతడికి ఈ అవార్డును అందించారు. ఆదివారం హైద్రాబాద్లోని రవీంద్ర భారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన భారత్ విభూషణ్ అవార్డును అందుకున్నారు. రాష్ట్రం తో పాటు వివిధ ప్రాంతాల్లో ఆర్టిస్టుగా అనేకమైన విశ్లేషణాత్మక మైనటువంటి కళాకారుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించి నందుకుగాను ఆయన కు ఈ విశిష్ట గౌరవం దక్కింది. అద్భుతమైన అవార్డును అందుకున్న గోపాల్ గౌడ్ కు స్థానికులు అభినందనలు తెలిపారు.

## ట్రస్మా మేడ్చల్ జిల్లా కమిటీ ఎన్నిక

### అధ్యక్షులు గా శ్రీకాంత్ రెడ్డి
### ప్రధాన కార్యదర్శి గా బిర్రు ఆంజనేయులు
### కోశాధికారి గా గిరిబాబు ల నియామకం

కూకట్ పల్లి, ఏప్రిల్ 13, ప్రజా కలం ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల యాజమాన్యం సంఘం (ట్రస్మా) మేడ్చల్ జిల్లా నూతన కమిటీని ఆదివారం శామీర్ పేట లో జరిగిన ఒక కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కాప్రా



మండలం కు చెందిన శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కుత్బుల్లాపూర్ కు చెందిన బిర్రు ఆంజనేయులు, కోశాధికారిగా మేడ్చల్ చెందిన గిరిబాబు లను ఎన్నుకున్నారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, అధికార ప్రతినిధి రామచందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేష్, గొనె హనుమంత్ రెడ్డి, రాంనర్సయ్య లు హాజరై ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు ఎన్నికల సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చలు జరిపిన ఎన్నికల అధికారులు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారం పై నిరంతరం పాటుపడతామన్నారు. మునుముందు మన ముందు ఎన్నో సమస్యలు ఎదురు కాబోతున్నాయని స్పష్టం చేశారు. వాటన్నిటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను కరస్పాండెంట్లు అభినందనలు తెలిపారు. ఎన్నికల అధికారులుగా రాంచందర్, రాంరెడ్డి, సత్యారెడ్డి లు వ్యవహారించారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన గాలి రాములు

గజ్వేల్:13 ఏప్రిల్ 2025 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లోని మల్లన్న సాగర్ ఆర్ అండర్ కాలనీలోని సింగారం గ్రామంలో అనారోగ్యంతో పది రోజుల క్రితం గూడూరు పోచమ్మ మృతి చెందింది. ఆదివారం దశదినకర్మ కావడంతో విషయం తెలుసుకున్న సింగారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గాలి రాములు, మృతురాలి భర్త పోచయ్య, కుమారుడు ప్రేందాస్, కూతురు రేష్మలకు పరామర్శించి మనోధైర్యం కల్పించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాములు వెంట గూడూరు స్వామి, కనకయ్య, గాలి అశోక్, శ్రీను తదితరులు ఉన్నారు.



## పాస్టర్ ప్రవీణ్ పగడాల గుణ-శీలతకు కలంకం




కంటోన్మెంట్: ఏప్రిల్ 13 ప్రజా కలం ప్రతినిధి

పాస్టర్ ప్రవీణ్ పగడాలను తాగుబోతుగా చిత్రీకరించారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు శాంసంగ్ రాజు ఆరోపించారు. కంటోన్మెంట్ నియోజక వర్గం రెండవ వార్డ్ అన్నా నగర్ లో ఏర్పాటు చేసిన మట్టల ఆదివారం ను పురస్కరించుకుని స్థానికంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ ప్రారంభించారు. అన్నా నగర్ చౌరస్తా నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ రసూల్ పురా వరకు చేరుకకుంది. స్థానిక హార్వెస్ట్ హాల్ లో ప్రత్యేక మీటింగ్ ఏర్పాటు చేసి పాస్టర్ల ఐక్యతను చాటి చెప్పారు. ఈ సందర్భంగా పాస్టర్ ప్రవీణ్ మరణించి 21 రోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నీతిమంతుని మరణం జ్ఞాపకం చేసుకోవడం మంచిదని బైబిల్ సెలవిస్తుందని పలువురు పాస్టర్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో సంఘాలపై జరుగుతున్న సంఘర్షణను ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కొద్ది రోజుల క్రితం పాస్టర్ ప్రవీణ్ పగడాలను హత్య చేసి తాగుబోతుగా చిత్రీకరించారని సాంసంగ్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు కేసు దర్యాప్తు జరుగుతున్న సందర్భంలోనే కొద్దిమంది అనేక వీడియోలను విడుదల చేసి ఆయన గుణశీలతకు భంగం కలిగించారని తెలిపారు. ఇప్పటికైనా క్రైస్తవ సంఘాలు ఐక్యం కావాలి, పాస్టర్లు ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఏర్పడిందని పేర్కొన్నారు. పాస్టర్లకు, సంఘాలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని వారిని గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. సంఘాలు, పాస్టర్ల కోసం సంఘ సభ్యులు ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకొని ఆయా విషయాల పై చర్చించుకుని, తగిన చర్యలు ప్రణాళికల తో ముందుకు సాగవలసిన అవసరం ఉందన్నారు. క్రైస్తవ పాస్టర్లు పై దాడులు జరుగుతున్నాయని, వారి విలువేంటో భవిష్యత్తులో తెలుస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మట్టల ఆదివారం సందర్భంగా క్యాండిల్ వెలిగించి శాంతిని ప్రకటించారు. మట్టల ఆదివారం సందర్భంగా స్థానిక సంఘా లను నడుపుతున్న కాపరులకు సహకరించి ఆయా సంఘాలలో భాగస్వాములు కావాలని, ఆయా పాస్టర్లకు ప్రోత్సాహం కల్పించాలని సూచించారు. అనంతరం పాస్టర్లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిషప్ ఏఎస్ రావు బిషప్ ఎలీషా,రెవరెండ్ యేసు రత్నం, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు



కంటోన్మెంట్: ఏప్రిల్ 13 ప్రజా కలం ప్రతినిధి

కంటోన్మెంట్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వారోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర బిజెపి పార్టీ నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు కంటోన్మెంట్ అసెంబ్లీలోని పలు వార్డులు బొల్లారం, లాల్ బజార్, కారా?న, పికెట్ లలోని అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేశారు. అనంతరం పాలాభిషేకం నిర్వహించి పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు. మహనీయుని సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయ సాధనలో ముందుకు సాగుతామని ప్రతిజ్ఞ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరూ వాడని బిజెపి నాయకులు స్పష్టం చేశారు. రాజ్యాంగ నిర్మాతను కాంగ్రెస్ పార్టీ అడుగడుగున అంబేద్కర్ ను అవమాన పరిచిందనీ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబ సభ్యులకు మాత్రమే భారత రత్న ఇచ్చుకున్నారు,తప్పా అంబేద్కర్ కు భారత రత్న ప్రకటించకుండా అవమాన పరిచారని గుర్తుచేశారు. కానీ బిజెపి అంబేద్కర్ సేవలు గుర్తించి ఆయనకు భారత రత్న అందించిందనీ అన్నారు.ఇక పంచతీర్థాల అభివృద్ధికి బీజేపీ కృషి చేసిందని దేనని పలువురు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోర్డు మెంబర్ నర్మదా మల్లికార్జున్, మాజీ బోర్డు వైస్ ప్రెసిడెంట్ మల్లికార్జున్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే వంశ తిలక్,బిజెపి సీనియర్ నాయకులు జెవి నర్సింగ్ రావు, ధనుంజయ్ చారి, టోపీ శంకర్, విజయానంద, సతీష్, వార్డు పూర్వ అధ్యక్షులు, నూతన అధ్యక్షులు, కార్యకర్తలు, తదితర నాయకులు పాల్గొన్నారు.

---

## రైతులు పండించిన చివరి గింజ వరకు కొంటాం...

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం
### దేశాయిపేట లో 20 లక్షలతో ఎరువుల గోధం నిర్మాణానికి భూమి పూజ



భీమారం ఏప్రిల్ 13 (ప్రజా కలం ప్రతినిధి) రైతులు పండించిన చివరికి గింజ వరకు కోనుగోలు చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మేడిపల్లి, భీమారం మండల పరిధిలోని వల్ల0పల్లి, మన్నెగూడెం, ఈదుల లింగంపేట గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, కట్లకుంట, వల్ల0పల్లి, దమ్మనపేట, మాన్నెగూడెం,ఈదుల లింగంపేట, దేశాయిపేట గ్రామాల్లో 1 కోటి 89 లక్షలతో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు.రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని వివరించారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా తల్లులను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం కొనుగులు కేంద్రాలను వారికి కేటాయించారని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పెద్ద పీట వేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు. రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు. సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు అదనంగా రూ. 500 ఇస్తున్నదని తెలిపారు. పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కలెక్టర్, అధికార యంత్రాంగం కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, సరిపడా టార్పలిన్ కవర్లు, గన్ని సంచులు,ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని విప్ ఆదేశించారు. రైతులు పండించిన పంట చివరి గింజా వరకు కొంటామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు..1 కోటి 89 లక్షలతో మండల పరిధిలోని పలు గ్రామాల్లో నూతన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ ల నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగిందన్నారు.. రానున్న రోజుల్లో ఉమ్మడి మేడిపల్లి మండలన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు వీరి వెంట ఉమ్మడ మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, ఉమ్మడి మేడిపల్లి భీమవరం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఏనుగు రమేష్ రెడ్డి మరియు తాజా మాజీ సర్పంచులు మార్కెట్ కమిట్ డైరెక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదువుకోవాలి - బండి రమేష్

కూకట్ పల్లి, ఏప్రిల్ 13, ప్రజా కలం ప్రతినిధి:

ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించడానికి ప్రయత్నించాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు.




బాలనగర్ నవజీవన్ నగర్ స్కూల్లో జరిగిన ఇంటర్ స్కూల్ కాంపిటీషన్ వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను ఆయన శనివారం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ప్రతి విద్యార్థి ప్రతిరోజు అప్డేట్ అవుతుండాలని లేనిపక్షంలో వెనుకబడిపోతారన్నారు. చదువుకుంటే అన్నీ ఉన్నట్లేనని చదువును ఎవరూ దొంగలించలేరన్నారు. ఎవరి జీవితాన్ని వారి చక్కదిద్దుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, లక్ష్మయ్య, రామ్మోహన్, అస్లాం, శివ చౌదరి, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ లో చేరినారు అనేవారు కాంగ్రెస్ నాయకులు కాదు

### మల్కాజిగిరి యూత్ కాంగ్రెస్ నాయకులు

మల్కాజిగిరి ఏప్రిల్ 13(ప్రజా కలం ప్రతినిధి)

కాంగ్రెస్ పార్టీ నుంచి టిఆర్ఎస్ పార్టీలో చేరిందని చెప్తున్నా మల్కాజిగిరి నాయకులు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారు కాదు అని మల్కాజిగిరి యూత్



కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు.సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ లో చేరిన నాయకులు గతంలో కనకారెడ్డి తో పనిచేసిన వారు అని వారికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని వారు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీలో గతంలో ఎన్నుకోబడిన కార్పొరేటర్లు కూడా హనుమంతరావు వేసిన భిక్షతో గెలిచినవారు అని తెలిపారు.మాజీ మంత్రి కేటీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత లేదని మల్కాజిగిరికి వచ్చి రేవంత్ రెడ్డిని విమర్శిస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ తరపున తగిన బుద్ధి చెబుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సాయి కిషోర్,అజయ్,రాహుల్, రాజ్,మధు,యూసుఫ్, మణికంఠ,వంశీ,శ్యాం, వరుణ్,శశి,నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా

### ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

ములుగు జిల్లా ఏప్రిల్ 13 నూగూరు వెంకటాపురం (ప్రజాకలం ప్రతినిధి) వెంకటాపురం మండల కేంద్రం ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో ఆదివారం



ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద పదిమందికి చెక్కుల పంపిణీ చేశారు పేదల వైద్యానికి ప్రభుత్వం భరోసాగా ఉంటుందని వివిధ వైద్యశాలలో చికిత్స పొందినవారికి ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం క్రింద పదిమందికి చెక్కులు పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి ఎ సి ఎస్ అధ్యక్షులు చిడెం మోహన్ రావు అన్నారు మొత్తం 8.50 లక్షలు పంపిణీ చేయడం జరిగింది ఈ ముఖ్యమంత్రి సహాయనిది పంపిణీ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెం సాయి,ఎస్సీ సెల్ అధ్యక్షులు సాధనపల్లి శ్రీనివాసరావు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీరాముల రమేష్,మద్దుకూరి ప్రసాద్,ఇంకా పలువురు నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యక్రమంలో పాల్గొన్నారు

## రైస్ మిల్ యజమానిని పరామర్శించిన సుజిత్ రావు

మెట్ పల్లి: ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజా కలం)మెట్ పల్లి మండలం కొండ్రికర్ల గ్రామ శివారులో ఉన్న మహాలక్ష్మి ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకోగా, ఈ విషయం తెలుసుకున్న టిపిసిసి డెలికేట్ సుజీత్ రావు రైస్ మిల్ యజమాని ఆదివారం గంగారెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.వారితో పాటు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా కాంగ్రెస్ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ, టీపీసీసీ సోషల్ మీడియా కో కన్వినర్ కట్ట మనోజ్,వెంకట గిరి,కల్లెడ గంగాధర్,యండి జాఫర్,బైండ్ల శ్రీకాంత్,కోరే రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.





## ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మేడిపల్లి ఏప్రిల్ 13 (ప్రజా కలం ప్రతినిధి)

మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ , ప్రభుత్వ విప్ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ వినోద్ చే ప్రారంభించారు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఆరుకాలం పండించిన పంటను ఐకెపి కేంద్రంలో అమ్ముకొని లాభపడాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఏపియం అశోక్ ,ఎంపీవో నీరజ, ఆర్ ఐ,రమేష్ , సీసీ, VOA లు, మహిళా సంఘ అధ్యక్షులు, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## పేదింటి మహిళ పెళ్ళికి పుస్తె..మట్టెలు. అందజేత

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 10 (ప్రజాకలం):మెట్ పల్లి మండలంలోని మేడిపల్లి



గ్రామంలో పాలెపు లక్ష్మీ నరసయ్య కూతురు భాగ్యశ్రీ వివాహానికి ఆర్థిక సాయం చేయాలని భావించి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వివాహానికి కావాల్సిన పుస్తె - మట్టెలు,చీర 70 మందికి సరిపడ బోజన సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సురి శ్రీనివాస, తిరుపతి రెడ్డి, హరీశ్, వేణు రావు, దీపక్,సన్నీ, రాహుల్, విజయ్, రవితేజ పాల్గొన్నారు.

## మెటపల్లి లో శ్రీపాద రావు వర్ధంతి.

మెట్ పల్లి: ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజా కలం) టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు నివాసంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు




26వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ వారు చేసిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సెల్ జాయింట్ కో - ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,రాష్ట్ర సేవాదళ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,వెంకట గిరి,యండి జఫర్, బైండ్ల శ్రీకాంత్, కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగ సీతారామస్వామి రథోత్సవం

రాయికల్ ఏప్రిల్ 13 (ప్రజా కలం ప్రతినిధి )

రాయికల్ మండలంలోని తాట్లావాయి గ్రామంలో ఆదివారం సీతారామస్వామి రథోత్సవ కార్యక్రమాన్ని కనుల పండుగ నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా ఆలయ పురోహితులు



ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంతో పాటు చుట్టుపక్క ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథోత్సవ కార్యక్రమాన్ని తిలకించారు. రథాన్ని లాగుతూ తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జగదేవ్ పేట గ్రామం లో బీజేపి గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం

### -రాష్ట బీజేపి పార్టీ పిలుపు మేరకు

### -వెల్గటూర్ మండల పార్టీ అధ్యక్షులు గోపాత్తి జనార్ధన్ ఆధ్వర్యంలో




ఎండపల్లి, ఏప్రిల్ 13 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూరు మండలం జగదేవ్ పేట గ్రామం లో "గావ్ చలో బస్తీ చలో ' కార్య క్రమం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గోపాత్తి జనార్ధన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని స్వచ్ఛ భారత్ లో భాగంగా శుభ్రపరచడం జరిగింది అదే విధంగా రేషన్ షాప్ ను సంద ర్శించి సన్నబియ్యం పంపిణీ చేయడం జరిగింది నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి అయిన తరువాత కరోనా నుంచి ఉచిత బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది ఇదేవిధంగా ఎప్పుడు సన్న బియ్యం 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం 1 కిలో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు తరువాత జగదేవ్ పేట్ గ్రామని కి చెందిన బాబ్రీ మసీదు కూల్చివేత లో పాలుపంచుకున్న కరసేవకుడు పత్తిపాక శంకరయ్య ను శాలువాతో సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు పరువెల్లీ జీవన్ రావు సంగా వెంకటగిరి మూడి మాదుగుల భూమయ్య దుబ్బాక సాగర్ తిరుపతి రెడ్డి సత్యనారాయణ రెడ్డి భీసవేని హరీష్ గడ్డం జితేందర్ రెడ్డి దేశ్ముక్ మంచికట్ల శేఖర్ బీసవేని చంద్రయ్య కరసేవకుడు పత్తిపాక శంకరయ్య శాతార్ల సుమన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం

### -ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

### -వడ్ల కొనుగోలులో పకడ్బంది చర్యలు.

### -రైతులను మోసం చేసిన ప్రభుత్వం బి.ఆర్.ఎస్ మాత్రమే.

### -ప్రజా ప్రభుత్వంలో చివరి ఆయకట్టు వరకు సాగు నీరందించాం.

కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్13:(ప్రజాకలం ప్రతినిధి)గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.ఆదివారం మండలంలోని మడిపల్లికాలనీ, అంకంపల్లి,మడిపల్లి, ఆశన్నపల్లి,పెగడపల్లి, కాల్వశ్రీరాంపూర్ గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులు,రైతులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.నేను ఎమ్మెల్యే అయిన తర్వాత మూడు సీజన్లు గింజ కటింగ్ లేకుండా రైతుల వరి ధాన్యం కొనడం జరిగిందని ఈ నాలుగో పసలుకు కూడా గింజ కటింగ్ ఉ ఒడదని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వములో 10 సంవత్సరాలు రైతుల వరి ధాన్యము నుంచి క్వింటాలుకు 10 నుంచి 15 కిలోల వరకు కోతబెట్టి రైతన్నలను ఇబ్బందికి గురి చేశారని అన్నారు.ఈ నియోజకవర్గంలో ఈ వేసంగిలో కూడా మన ప్రజా ప్రభుత్వం సహకారంతో ప్రతి పంటకు సాగునీరు అందించానని అన్నారు.ఎస్సారెస్పీ కాలువలు,హుస్సేన్ మియా వాగును నమ్ముకొని పంట వేసిన ప్రతి రైతు గుంట భూమి ఎండకుండ సాగునీరు అందించడం జరిగింది అని గతంలో వేసంగిలో ఎప్పుడు ఎస్సారెస్పీ సాగునీరు అందని ఎదులపూర్, పెద్దరాతుపల్లి,వెన్నంపల్లి,మల్యాల జగ్గయ్యపల్లి,మిర్జంపేట,కాల్వ శ్రీరాంపూర్,ఊషన్నపల్లె,కిష్టంపేట తదితర గ్రామాలకు డి 83,డి 86 కాల్వల ద్వారా సాగునీరు అందించి పంటలు ఎండిపోకుండా కాపాడడం జరిగిందన్నారు.అనుకోకుండా అకాల వర్షం పడితే రైతుల తడిసిన ధాన్యాన్ని ఉప్పు నీళ్ళు కలిపి ఎండబోసి ఆ ధాన్యమును ప్రత్యేకంగా కాంటాలు పెట్టిస్తే గింజ కటింగ్ లేకుండా అమ్మిచ్చే బాధ్యత నాది అని అన్నారు.సన్న వడ్లకు గత వాన కాలంలో మన నియోజకవర్గంలో 59 కోట్ల 62 లక్షలు రైతులకు బోనస్ ఇవ్వడం జరిగింది అన్నారు.ఈసారి కూడా సన్న వడ్లకు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుంది అన్నారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ రాంచేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గజేవేనా సదయ్య,ఎండి మునీర్,మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు పలువురు డైరెక్టర్లు,రైతులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మాస్టి సంఘం

## అధ్యక్షునికి ఘన సన్మానం



కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్ 13:(ప్రజాకలం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర మాస్టీ-45 ఎస్సి కుల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన దంతనపల్లి చిన్న స్వామి ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.ఆదివారం మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయం వద్ద చిన్న స్వామిని మాజీ ఎంపీపీ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ మాట్లాడుతూ.మాస్టీ-45 ఎస్సీ కులస్తులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని.వృత్తినే నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న వారిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.తెలంగాణలోని అన్ని జిల్లాలలో ఉన్న మాస్టీ కులస్థులు వారి సమస్యలు మా దృష్టికి తీసుకొస్తే పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తామని సారయ్య గౌడ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ పాటు సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేణ సదయ్య,మాజీ సర్పంచ్ మధాసు సతీష్,మాజీ ఎంపిటీసీ లు రావిసదానందం,పొచాల సదానందం గౌడ్,నాయకులు రమేష్ గౌడ్,నరేందర్,దంతనపల్లి అంకుష్,సింగిల్ విండో డైరెక్టర్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,తదితరులు ఉన్నారు.

## దైవ దర్శనాలు చేసుకున్న ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

### -మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో

ఎండపల్లి, ఏప్రిల్ 13 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నేతలు, పార్టీ కుటుంబ సభ్యులు ఆదివారం గొడిశెలపేట, ముంజంపల్లి గ్రామాల్లోని దేవాలయాలను దర్శించుకున్నారు. గొడిశెలపేట గ్రామంలోని శ్రీ చెన్న కేశవ స్వామి సమేత శ్రీదేవి (లక్ష్మి) భూదేవి దేవాలయాన్ని, ముంజంపల్లి గ్రామంలోని రంగనాయక



గోదాదేవి మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి సమేత అలువేలు మంగ పద్మావతి దేవాలయాల్లో నిత్యార్చకులు, పండితులు కాంగ్రెస్ పార్టీ నేతలకు గోత్రనామాలు పటించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలను ఆలయ కమిటీ అధ్యక్షులు సబ్బు కేశవ్ కాంగ్రెస్ నేతల ను శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వెల్గటూరు మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, వెల్గటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి రమేష్, యువజన కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వెల్గటూరు మండల అధ్యక్షులు పూదరి రమేష్, యువజన కాంగ్రెస్ పార్టీ ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ అధికార ప్రతినిధి గాజుల విజయ్ గౌడ్, మాజీ సర్పంచ్ గోపు పోచయ్య యాదవ్ మాజీ ఉప సర్పంచ్ సింగతి వెంకటస్వామి గెల్లు శ్రీనివాస్ యాదవ్ గాజుల లక్ష్మణ్, గొడిశెలపేట ఆలయ కమిటీ ఛైర్మన్ సబ్బు కేశవ్, ముంజంపల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు సింగిరెడ్డి లింగా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ను దర్శించుకున్న వెల్గటూరు మాజీ ఎంపీపీ పోనుగోటి శ్రీనివాసరావు

ఎండపల్లి, ఏప్రిల్ 13 : ( ప్రజా కలం ప్రతినిధి )



ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రం లో ఎర్రగుంట పల్లె శివారులో దుర్గామాత ను ధర్శించుకున్నారు రాష్ట్ర నాయకులు ఫోనుగంటి శ్రీనివాస్ రావు గుడికి అడగగానే ఆర్థిక సాయం స్పందించారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవి జనార్దన్, పాలకుర్తి రేణుకదేవి-రాజేశం, (మాజీ ఎంపీటీసీ సభ్యులు) దేవి అఖిల్, కంసాని ఎల్లయ్య, గాజుల లక్ష్మణ్, అమరపెల్లి మల్లేశం, బేక్కం జనార్దన్, బొల్లి శివకృష్ణ, దళిత నాయకులు దేవి రాజలింగయ్య జ్యోతి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల గడువు తేదీనిపొడిగించాలి ....టిపిసిసి

### లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 13 (ప్రజాకలం) :రాష్ట్రంలోని నిరుద్యోగ యువత సంక్షేమం కోసం సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన



రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల గడువు తేదీని ఈ నెలాఖరు వరకు పొడగించాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని లక్షలాది నిరుద్యోగ యువతకు నైపుణ్య అభివృద్ధి, ఉపాధి అవకాశాల ద్వారా సాధికారత కల్పించేందుకు రూపుదిద్దిన ఈ పథకం యువజన సంక్షేమానికి మార్గదర్శకంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కోసం రూ. 8 వేల కోట్లతో చేపట్టిన ఈ పథకం యొక్క దరఖాస్తు గడువు ఈనెల 14వ తేదితో ముగియనుందనీ, దరఖాస్తుల కోసం ఏర్పాటు చేసిన సర్వర్ సాంకేతిక సమస్యలతో మొరాయించడం కారణంగా లక్షల సంఖ్యలో ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందకుండా తహసీల్దార్ కార్యాలయాల్లో పెండింగ్ లో ఉన్నాయనీ, ఈకారణంగా దరఖాస్తులను నిరుద్యోగ యువత సకాలంలో చేసుకోలేక పోయిందని తెలిపారు. కావున రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత భవిష్యత్తు, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల గడువు తేదీని ఈ నెలాఖరు వరకు పొడగించాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 13 (ప్రజాకలం):14 న సోమవారం 14 న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 వరకు మరమ్మత్తుల దృష్యా మెటపల్లి టౌన్ 2 సెక్షన్ పరధిలోని సుల్తాన్ పుర పరధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఎన్పీడీసీఎల్ టౌన్ 2 ఏఈ రవి తెలిపారు. కలుగుతున్న అసౌకర్యానికి వినియోగదారుల సహకరించాలని విజ్ఞప్తి చేశారు

# నిత్యవసర సరుకులు అందించిన అమ్మ చారిటబుల్ ట్రస్ట్.

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 13 (ప్రజా కలం ప్రతినిధి )

మండలం లోని వర్షకొండ గ్రామానికి చెందిన మెండె చిన్న ముత్తన్న (32) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఈనెల 6న మృతి చెందాడు. ఇతనికి భార్య లక్ష్మి (28), ముగ్గురు పిల్లలు ఉన్నారు. పిల్లలు కూతురు (9), ఇద్దరు



కొడుకులు (కవలలు) 4 సంవత్సరాలు. మూడు పదుల వయస్సు లోనే భర్త ఆకస్మిక మృతితో భార్య, పిల్లలు అనాధలుగా మారారు. భార్య లక్ష్మీ కూడా ప్రస్తుతం అనారోగ్యం తో బాధపడుతుంది. ప్రస్తుతం భార్య, పిల్లలు ఆపాన్నాహాస్తాం కోసం ఎదురుచూస్తున్నారు. విషయం తెలిసిన మెట్పల్లి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహక అధ్యక్షుడు పూల శ్రీనివాస్ ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ చేతులమీదుగా నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. జగ్గాసాగర్ గ్రామానికి చెందిన ఇల్లందుల శ్రీధర్ శ్రీలత కుమారిని జన్మదిన సందర్భంగా వర్ష కొండ గ్రామనికి చెందిన నిరుపేద నిరుపేద కుటుంబానికి ఎస్సై అనిల్ చేతుల మీదుగా ఈ నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. పిల్లలు చదువుల కోసం దాతలు ముందుకు రావాలని కోరారు.

## ఇటిక్యాల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

రాయికల్ ఏప్రిల్ 13 (ప్రజా కలం ప్రతినిధి)

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద




ఆదివారం జగిత్యాల శ్రీ వెంకటేశ్వర అర్థో, జనరల్ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ టి.విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని నిరుపేదలకు తక్కువ ఖర్చుతో వైద్యం అందించడం, 24 గంటలు అందరికీ అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాటిపెల్లి గంగారెడ్డి, కొమ్ముల ఆదిరెడ్డి, నల్ల గంగారెడ్డి, గడ్డం సంజీవరెడ్డి, గ్రామీణ ఆర్ఎంపీ వైద్యులు, గ్రామ నాయకులు యువకులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో యువకుల రక్తదానం

రాయికల్ ఏప్రిల్ 13 (ప్రజా కలం ప్రతినిధి)



రాయికల్ మండలం రామాజిపేట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ఆదివారం ఓ మహిళకు అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఆదుకున్నారు. అదే గ్రామానికి చెందిన మొగిలిపేట రాధ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ జగిత్యాల ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా వైద్యులు రక్తం అవసరం ఉందని గుర్తించారు. విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన చంద నరేందర్ తో పాటు తేజలు కలిసి బీ పాజిటివ్ రక్తాన్ని దానం చేసి ఆదుకున్నారు. రక్తదానం చేసి ఆదుకున్న యువకులను కుటుంబ సభ్యులతో పాటు వైద్యులు అభినందించారు.

## దుద్దిల్ల శ్రీపాద రావు సేవలు చిరస్మరణీయం

పెద్దపల్లి,ఏప్రిల్ 13:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

స్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు రాష్ట్రానికి,ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చేసిన సేవలు చిరస్మరణీయం అని పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్లు ఎలువాక రాజయ్య, సుల్తానాబాద్ గాజుల లక్ష్మీ రాజమల్లు కొనియాడారు.శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ బస్టాండ్ వద్ద గల శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీపాద రావు చేసిన సేవలను స్మరించుకున్నారు.ఆయన ఆశయాలను కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు తూముల శ్రీనివాస్,ఆకుల వివేక్ స్వామి,మంథని మాజీ మార్కెట్ ఛైర్మన్ ఆకుల కిరణ్,కొట్టె రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# జై బాపూ జై భీం జై సంవిధాన్ జైత్ర యాత్ర



ఖమ్మం ఏప్రిల్ 13 (ప్రజాకలం ప్రతినిధి):

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గే మరియు లోక్ సభ ప్రతిపక్ష నేత, భావి భారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ గారి ఆదేశానుసారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ ప్రభుత్వ పెద్దలు సీఎం రేవంత్ రెడ్డి గారి, డెప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారి పిలుపు మేరకు నిర్వహిస్తున్న జై బాపూ జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం రావినూతల, పెద్ద బీరువల్లి గ్రామాలకు చేరింది. పలు చోట్ల ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు పైడిపల్లి కిషోర్ కుమార్ గారు, కర్నాటి రామ కోటేశ్వరరావు గారు మరియు మండల అధ్యక్షులు గాలి దుర్గారావు మరియు పలు పార్టీ బాధ్యతలలో ఉన్న పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, మీడియా మిత్రులు పార్టీ కార్యకర్తల తో కలిసి యువనేత బీపీ నాయక్ పాల్గొనడం జరిగింది. రాజ్యాంగ పరిరక్షణ ఆవశ్యకత, బీజేపీ దోపిడీ విధానం, బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయం, ప్రజా ప్రభుత్వ లక్ష్యం సాధించిన విజయాలు ప్రజా పథకాలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ప్రజలకు వివరించడం జరిగింది.

## బాలిక కిడ్నాప్, హత్య..
# నిందితుడు ఎన్‌కౌంటర్..



బెంగళూరు, ఏప్రిల్ 14: కర్ణాటకలోని హుబ్బళీలో ఐదేళ్ల చిన్నారిని కిడ్నాప్ చేసి.. ఆపై హత్య చేసిన వ్యక్తి ఎన్‌కౌంటర్‌లో మరణించాడని పోలీస్ ఉన్నతాధికారులు ఆదివారం వెల్లడించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఓ పోలీస్ సైతం గాయపడ్డారని చెప్పారు. బాలికను కిడ్నాప్ చేసిన వ్యక్తిని పోలీసులు చుట్టు ముట్టి లొంగిపోవాలని సూచించారని తెలిపారు. కానీ అతడు పోలీసుల సూచనలను లక్ష్య పెట్టలేదన్నారు. అంతేకాకుండా.. పోలీసులపై అతడు దాడికి తెగబడ్డాడని.. దీంతో తమ కాల్పుల్లో అతడు మరణించాడని పోలీస్ ఉన్నతాధికారులు వివరించారు.

ఇంతకీ ఏం జరిగిందంటే..

హుబ్బళీలో శనివారం ఐదేళ్ల చిన్నారని బిహార్ రాజధాని పాట్నాకు చెందిన నితీష్ కుమార్ అనే యువకుడు కిడ్నాప్ చేశాడు. అనంతరం ఆ పాపను షెడ్‌లోని తీసుకు వెళ్లి అత్యాచారానికి యత్నించారు. ఇంతలో ఆ బాలిక బిగ్గరగా కేకలు వేసింది.

దీంతో స్థానికులు వెంటనే స్పందించి.. షెడ్ వద్దకు చేరుకున్నారు. ఈ విషయాన్ని గమనించి నితీష్ కుమార్.. ఆ బాలికను హత్య చేసి అక్కడి నుంచి పరారైయ్యాడు. దీంతో స్థానిలంతా కలిసి భారీగా అశోక్ నగర్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. ఈ హత్యకు పాల్పడిన నితీష్ కుమార్‌ను తమకు అప్పగించాలని.. అతడిని ప్రజా కోర్టులో శిక్షిస్తామని పోలీసులను డిమాండ్ చేశారు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

స్థానిక సీసీ ఫుటేజ్ ఆధారంగా బిహార్ రాజధాని పాట్నాకు చెందిన నితీష్ కుమార్‌గా పోలీసులు గుర్తించారు. అనంతరం అతడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఆ క్రమంలో అతడిని పట్టుకొనేందుకు వారు యత్నించారు. అందులోభాగంగా అతడిని చుట్టుముట్టారు. లొంగిపోవాలని అతడిని పోలీసులు సూచించారు. కానీ వారిపైనే అతడు దాడికి యత్నించడంతో.. ప్రాణ రక్షణ కోసం అతడిపై పోలీసులు కాల్పులు జరిపారు. దీంతో నితీష్ కుమార్ అక్కడికక్కడే మరణించాడు. ఇంకోవైపు ఐదేళ్ల చిన్నారి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వానుపత్రికి తరలించారు. అయితే బాలికపై అత్యాచారం జరిగినట్లు వారు ఎటువంటి ప్రకటన చేయలేదు. వైద్య నివేదిక అందిన తర్వాత చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాఫ్
రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

తెలంగాణలో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



సంప్రదించాల్సిన నంబరు:
+91 95535 39999

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను




# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రాయికల్ ఏప్రిల్ 13 (ప్రజా కలం ప్రతినిధి)

ఇటిక్యాల గ్రామంలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేశారు. వీరి యొక్క పదవ తరగతి బ్యాచ్ 2000 దాదాపుగా 25 సంవత్సరాల తర్వాత అనగా సిల్వర్ జూబ్లీ ఈ సందర్భంలో పూర్వ విద్యార్థులందరూ సమావేశమై వాళ్ళ యొక్క తీపి జ్ఞాపకాలని కుటుంబ యోగక్షేమాలను, సంతోషాలను పంచుకొని పాఠశాల యొక్క మధురమైన స్మృతులని జ్ఞాపకం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు చౌడారపు సతీష్ ఆడేపు మధుసూదన్ నరేష్ కొత్తూరు అశోక్ ప్రదీప్ నర్సయ్య మోయేజొద్దిన్ రమేష్, తిరుపతి అంజయ్య మారుతి శ్రీనివాస్ రమేష్ ప్రవీణ్ రమేష్ లావణ్య సునీత రజిత వసంత సుజాత లక్ష్మి గంగ జమున రాజేశ్వరి సుమలత గంగాజల పాల్గొన్నారు.

## కళానగర్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 13 (ప్రజాకలం) :

మెట్ పల్లి పట్టణంలోని కళానగర్ లో వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికను ఆదివారం నిర్వహించినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.



వాకర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా వొడ్డటి నారాయణ, ఉపాధ్యక్షుడిగా, తిప్పర్తి వెంకటస్వామి, కోశాధికారిగా తంగళ్ల పల్లి రాజేశ్వర్ తో పాటు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు వొడ్డటి నారాయణ మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. నూతన కార్యవర్గం ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## కలిసికట్టుగా ఉంటేనే సమస్యల పరిష్కారం సాధ్యం

జగిత్యాల, ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజాకలం) : అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలను హక్కులు, బాధ్యతలు ఉద్యమ నేత్రాలుగా, ప్రాంతాలు, యాజమాన్యాలు, క్యాడర్లు, మతాలు, కులాల అంతరాలను అధిగమించి, ఉ



పాధ్యాయులు అందరికీ ఒకే సంఘం అనే చారిత్రక ఆవశ్యకతతో ఆవిర్భవించి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతూ, ఉపాధ్యాయుల పక్షాన నిలిచిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 12వ ఆవిర్భావ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని పతాకావిష్కరణ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు తిరుకోవెల శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి అంబటి భూమేశ్వర్, కోశాధికారి ఒజ్జ శ్రీనివాస్, జిల్లా బాధ్యులు పీవీ ప్రసాద్, కే. స్వర్ణలత, గోపి, దాసరి జయంత్ కుమార్, జయ భారతి, డి.జయశ్రీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముంజంపల్లి గ్రామం లో ఎడ్లబండ్ల పోటీ లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం
### -రంగనాయక గోదాదేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో

ఎండపల్లి, ఏప్రిల్ 13 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం ముంజంపల్లి గ్రామం లో రంగనాయక గోదాదేవి జాతర సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్లబండి పోటీల కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.



వెల్గటూర్ మండలం జగదేవ్ పేట గ్రామానికి చెందిన బచ్చుల హిమాన్షు ఎడ్లబండి ప్రధమ బహుమతి గెలుపొందగా 10 తులాల వెండి ని గెలుచుకున్నారు ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన మాదాసు శంకరయ్య ఎడ్ల బండి రెండవ బహుమతి గెలుపొందగా 5 తులాల వెండి ని గెలుచుకున్నారు గొల్లపెల్లి మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన శ్రీ ఆంజనేయం మూడవ బహుమతి గెలుపొందగా 3 తులాల వెండి ని గెలుసుకున్నారు వీరు విజేతలు గా నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు.మొదటి బహుమతిగా 10 తులాల వెండి రెండవ బహుమతి గా ఐదు తులాల వెండి మూడో బహుమతిగా మూడు తులాల వెండిని విజేతలకు ముంజంపల్లి గ్రామ రంగనాయక స్వామి గోదాదేవి సమేత రంగనాయక స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు సింగిరెడ్డి లింగారెడ్డి బహుమతులు ప్రధానం చేశారు.



## కాంగ్రెస్ పాలన పై అసంతృప్తిగా ఉన్న ప్రజలు

### పార్టీలో చేరిన పలువురికి కండువాలు కప్పి ఆహ్వానించిన మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 13, (ప్రజా కలం)

కాంగ్రెస్ పాలన పై రాష్ట్ర ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం పెద్దమ్మ తాండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం



శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో కాట్రవత్.రాములు నాయక్,హరిచంద్ నాయక్,లక్ష్మన్ నాయక్,శ్రీను నాయక్,లింగం నాయక్,దేవేందర్ నాయక్,శంకర్ నాయక్ తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన రాములు నాయక్ మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వ 14 నెలల పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, మేము కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికి గత కేసీఆర్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉన్నామన్నారు,కేసీఆర్ పార్టీలకు అతీతంగా పని చేశారని కొనియాడుతూ కాంగ్రెస్ పార్టీని బొందపెట్టడం మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం తధ్యమని అంటూ,అదే దృఢ సంకల్పంతో బీఆర్ఎస్ పార్టీలోకి వస్తున్నామని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కాళీ కావడం ఖాయమని.కేసీఆర్ జిందాబాద్, సబితమ్మ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.

## ఈద్ మిలాప్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 13,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి మున్సిపాలిటీ,జల్పల్లి సిద్ధార్థ యువజన సంఘం లో జమైతే ఇస్లాం హింద్ వాదే ఏ హుదా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రా రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భం గా సబితా ఇంద్రారెడ్డి ముస్లిం సోదరులకు ఈద్




మిలాప్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సామాజిక సమైక్యత, మత సామరస్యము పరిరక్షించేందుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మత పెద్దలు, గౌరవ మాజీ కౌన్సిలర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు శ్రీ. సూరెడ్డి కృష్ణారెడ్డి, , జల్పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ. యంజాల జనార్ధన్, శ్రీ. హమీద్ షర్పుద్దీన్, యూత్ వింగ్ అధ్యక్షులు యంజాల అర్జున్, సీనియర్ నాయకులు షేక్ అఫ్జల్, సయద్ పటేల్, మతిన్ పటేల్, Syedఇంద్రిస్, జల్పల్లి మున్సిపాలిటీ సోషల్ మీడియా కన్వీనర్ సయద్ అబ్బాస్ స్థానిక నాయకులు, మహిళా ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం ఏప్రిల్ 13,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలోని లేమూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం ప్రారంభోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "సనాతన ధర్మానికి ఆలయాలు కేంద్ర బిందువులు. ఈ దేవస్థానం మన గ్రామ అభివృద్ధికి ఆధ్యాత్మిక శక్తిని అందిస్తుంది. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరపున పూర్తి మద్దతు అందిస్తాను," అని హామీ ఇచ్చారు.అనంతరం గ్రామ ప్రజలతో మమేకమై ఆలయ నిర్మాణానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య జరిగిన ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మహిళా నాయకురాళ్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ సభ విజయవంతం చేయాలి

### - జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరావాలని
### - వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ సభకు సంబంధించి దిశా నిర్దేశం చేసిన
### రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కృష్ణారెడ్డి , మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, ఏప్రిల్ 13, (ప్రజా కలం)

వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ సభ విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కృష్ణారెడ్డి,మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి, కల్వకుర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, కందుకూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో ఈనెల 27వ తేదీన వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ సభకు సంబంధించి దిశా నిర్దేశం చేశారు. వరంగల్లులో నిర్వహించే రజతోత్సవ



సభ విజయవంతం చేసే విధంగా రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరావాలని సబితా ఇంద్రారెడ్డి ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఫోర్త్ సిటీకి ఒక వైపు సాగర హైవే మరో వైపు శ్రీశైలం హైవేతో పాటు మరెన్నో కనెక్టివిటీ రోడ్లు ఉండగా ఎవ్వరి జేబులు నింపడానికి ఈ గ్రీన్ ఫీల్డ్ 300 ఫీట్ల రోడ్డు తీయాలనుకుంటున్నారని, ప్రభుత్వం ఫోర్త్ సిటీ కొరకై గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తీస్తామనే నెపముతో రైతుల భూములు లాక్కొనే కార్యక్రమాన్ని విరమించుకోవాలని లేని యెడల రాబోయే రోజుల్లో రైతుల భూముల సంరక్షణ కొరకై ఉద్యమాన్ని నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని సబితా ఇంద్రారెడ్డి హెచ్చరించారు.అలాగే మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ఆర్ ఆర్ ఆర్ కు సంబంధించిన ఎనుముల అన్నదమ్ములు అక్రమ భూదందాలకు పాల్పడుతూ వారికి అనుగుణంగా అలైన్మెంట్ మార్చుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ 134వ జయంతిని వాడవాడనా నిర్వహించాలి

### మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం ఏప్రిల్ 13,(ప్రజా కలం)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు.

కందుకూరు, మహేశ్వరం మండలాలు, తుక్కుగూడ, జల్ పల్లి, మీర్పేట్, బడంగ్ పేట, ఆర్కేపురం, సరూర్ నగర్ డివిజన్లల్లోని అన్ని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించాలని కేఎల్ఆర్ సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి గారి హయాంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ శ్రేణులు, ఎస్సీ సెల్ నాయకులు పండుగలా జైభీమ్ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ప్రజల్లో ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై అవగాహన కల్పించేందుకు ఇంటింటికి కరపత్రాలు పంచాలని కిచ్చెన్న అన్నారు.రేపు తప్పకుండా బూత్ స్థాయి నాయకులు, ఇందిరమ్మ కమిటీలు, గ్రామశాఖ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు సహా అన్ని స్థాయిల లీడర్లు పాల్గొని అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని మరోసారి స్పష్టం చేశారు.

## వరుస సెలవులు రావడంతో ఇదే అదునుగా

# అక్రమ నిర్మాణాలు

### - అక్రమ నిర్మాణాలకు అడ్డగా బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్
### - ఎం.సి.ఆర్ కాలనీ ప్రధాన రహదారిపై అక్రమ నిర్మాణాలు




బాలాపూర్, ఏప్రిల్ 13,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్కు మూడు రోజుల సెలవులు రావడంతో, ఎం.సి.ఆర్ కాలనీ ప్రధాన రహదారిపై అక్రమ నిర్మాణాలు మళ్లీ ఊపందుకున్నాయి ఈ రోడ్డుపై భాగాన్ని కబ్జా చేసి గదులు నిర్మిస్తున్న సంగతి ప్రజలకు తెలిసిందే. కొద్దిరోజుల క్రితం వచ్చిన గాలి దుమారుతో ఈ అక్రమ నిర్మాణాల పైకప్పు ఎగిరిపోగా, అధికారులు చర్యలు తీసుకుంటారని భావించారు. అయితే,సెలవులు రావడంతో అవకాశంగా మలచుకున్న కబ్జాదారులు, అదే పనిని తిరిగి జోరుగా ప్రారంభించడం కొసమెరుపు. రహదారిపై అక్రమంగా గదులు నిర్మించడం జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు."రహదారులను కబ్జా చేస్తూ, నిబంధనలను పట్టించుకోకుండా ఇలా నిర్మాణాలు చేస్తే, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే కారణం" అని మండిపడుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, ఈ అక్రమ నిర్మాణాలను తొలగించాలని, ఇకపై ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని స్థానిక ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

ఇంత జరుగుతున్న బడంగ్ పేట మున్సిపల్ కమిషనర్ అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తుంది. ఇకనైనా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.







Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com